బుక్ ఫెయిర్.. స్పందన సూపర్

- అమీర్‌పేట స్టేషన్‌లో కితాబ్ లవర్స్ బుక్ ఫెయిర్
- 10 లక్షల పైచిలుకు పుస్తకాలు
- పోటెత్తుతున్న సందర్శకులు




పుస్తకాలు కొనుగోలు చేస్తున్న పాఠకులు, విద్యార్థులు, చిన్నారులు

సనత్‌నగర్: సృష్టిలో పుస్తకాన్ని మించిన మంచి నేస్తం లేరంటారు..హస్త భూషణంగా పుస్తకాన్ని పేర్కొంటారు. చదివేటప్పుడు తల దించుకునేలా చేస్తుందేమో గానీ..చదివాక అది పంచే సాహిత్యం తల ఎత్తుకునేలా చేస్తోంది. అలాంటి పుస్తక విలువను నానాటికీ పెంచేలా తరచూ బుక్ ఫెయిర్‌లను నిర్వహిస్తున్న న్యూఢిల్లీకి చెందిన కితాబ్ లవర్స్ సంస్థ మరోసారి నగర పుస్తక ప్రియుల చెంతకు చేర్చింది. గతంలో పలు మెట్రోస్టేషన్లలో ఏర్పాటు చేసిన బుక్ ఫెయిర్ తాజాగా అమీర్‌పేట మెట్రోస్టేషన్ వేదికగా అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ నెల 10న ప్రారంభమైన బుక్ ఫెయిర్ నేడు (ఆదివారం) రాత్రి 10 గంటలతో ముగియనుంది. మొత్తంగా అమీర్‌పేట మెట్రోస్టేషన్‌ను ప్రయాణికులకే కాదు..పుస్తక ప్రియుల స్వర్గధామంగా మారిపోయింది.

లోడ్ ది బాక్స్ కాన్సెప్ట్‌కు ఫిదా..

పుస్తక ప్రియులు లోడ్ ది బాక్స్ కాన్సెప్ట్‌కు పుస్తక ప్రియులు ఫిదా అయ్యి కితాబ్ లవర్స్ బుక్ ఫెయిర్‌కు క్యూ కడుతుంటారు. విడిగా ఒక పుస్తకం కొనుగోలు చేస్తే ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వస్తోంది. అదే బాక్స్ కాన్సెప్ట్ ప్రకారం ఎన్ని పుస్తకాలు బాక్స్‌లో పడితే అన్ని పుస్తకాలు తీసుకునే వెసులుబాటు కల్పించారు. అయితే సైజ్‌ను బట్టి బాక్స్‌కు ధర నిర్ణయించారు. చిన్నగా ఉండే మనీసేవర్ బాక్స్‌లో 10–13 పుస్తకాలు, ఆ తరువాత పరిమాణంలో ఉండే వెల్త్‌బాక్స్‌లో 17–20 పుస్తకాలు, 30కు పైగా పుస్తకాలు పట్టే ట్రెషర్ బాక్స్ వంటి మూడు రకాల బాక్స్‌లను అందుబాటులో ఉంచారు. రూ.1200 నుంచి 3,000 వరకు ఆయా బాక్స్‌ల ధరలు నిర్ణయించారు. అలాగే విడివిడిగా పుస్తకాలు కావాలన్నా కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది.

నేటితో ఆఖరు..

ఆదివారంతో బుక్ ఫెయిర్ ముగియనుంది. హైదరాబాద్‌లో ఎప్పుడు బుక్ ఫెయిర్ నిర్వహించినా మంచి స్పందన వస్తుందని నిర్వాహకుడు రాహుల్ పాండే తెలిపారు. వివిధ మెట్రోస్టేషన్లతో పాటు పలుచోట్ల ఇప్పటి వరకు 9 సార్లు బుక్ ఫెయిర్ నిర్వహించినట్లు తెలిపారు. అమీర్‌పేట మెట్రోస్టేషన్‌లో ఈ నెల 10న ప్రారంభమైన బుక్‌స్టాల్‌ను సుమారు 5వేల మంది వరకు సందర్శించినట్లు పేర్కొన్నారు. శని, ఆదివారాల్లో మరో 5 వేలు సందర్శకులు రావచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం రాత్రి 10 గంటలకు బుక్ ఫెయిర్ కొనసాగుతుందని చెప్పారు.

వ్యక్తిని బెదిరించి బంగారు గొలుసు లాక్కొని పరార్

అడ్డగుట్ట: ఒంటరిగా ఉన్న ఓ వ్యక్తిని బెదిరించి అతని వద్ద నుంచి బంగారు గొలుసు, సెల్‌ఫోన్ లాక్కెళ్లిన ఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ నాగరాజు వివరాల ప్రకారం.. దమ్మాయిగూడ ప్రాంతానికి చెందిన వీరేంద్ర నాయుడు(32) కో-డైరెక్టర్‌గా పని చేస్తుంటాడు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తార్నాకలోని గణేష టెంపుల్ పక్కనున్న బస్టాండ్ వద్ద ఒంటరిగా ఉన్న వీరేంద్ర వద్దకు రెండు బైక్‌లపై ఆరుగురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. అతన్ని బెదిరించి మెడలోని బంగారు గొలుసుతో పాటు సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు.

రైలు నుంచి జారిపడిన వ్యక్తి మృతి

సికింద్రాబాద్: రైలు నుంచి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. బిహార్ రాష్ట్రం భోజ్‌పూర్ జిల్లాకు చెందిన రాధారామ్‌పాండే (44) ఈ నెల 13న ఉపాధి కోసం దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో నగరానికి వచ్చాడు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైలు దిగే క్రమంలో కాలుజారి కింద పడడంతో తలకు గాయాలయ్యాయి. గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

వ్యక్తి అదృశ్యం

సికింద్రాబాద్: మతిస్థిమితం సరిగా లేక చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి అదృశ్యమైన ఘటన వారాసిగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ ప్రాంతంలోని పార్శిగుట్టలో నివసిస్తున్న శాంతా బాయి చిన్న కుమారుడు వినోద్‌కుమార్ (35) సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో హౌజ్‌కీపర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా వినోద్‌కుమార్ మతిస్థిమితం విషయంలో సమస్యలు రావడంతో చికిత్స తీసుకుని మందులు వాడుతున్నాడు. ఈ నెల 6న బయటకు వెళ్లి వస్తానని తల్లితో చెప్పి వెళ్లిన వినోద్‌కుమార్ ఎంతకీ రాలేదు. పలుచోట్ల వెతికినా ఫలితం లేక పోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కంటోన్మెంట్ కష్టాలు తీరుస్తా



ప్రచారంలో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి, శ్రీగణేశ్

కంటోన్మెంట్: కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే కంటోన్మెంట్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్‌తో కలిసి కంటోన్మెంట్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కంటోన్మెంట్‌కు సంబంధించిన కీలక సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. తాను ఎంపీగా, శ్రీగణేశ్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రసూల్‌పురా, అన్నానగర్ పరిధిలోని నివాసాలకు భూబదలాయింపు ద్వారా పట్టాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడం ద్వారా మెజారిటీ సమస్యలకు పరిష్కారం కలుగుతుందన్నారు.

నరేంద్రమోదీని మళ్లీ ప్రధానిని చేయాలి



సికింద్రాబాద్: దేశ ప్రగతి కోరుకునే ప్రజలంతా మరోమారు బీజేపీకి ఓటేసి నరేంద్రమోదీని మరోమారు ప్రధానిని చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. శనివారం ఆయన సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధి సీతాఫల్ మండి, బౌద్ధనగర్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేస్తూ మాట్లాడారు. నరేంద్రమోదీ రెండు మార్లు ప్రధానిగా చేసిన సేవలు ప్రపంచ దేశాల సరసన 5వ స్థానంలో నిలిపియన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు అవినీతి ఊబిలో కూరుకుపోయాయని సమర్థవంతమైన పాలన కోసం నరేంద్రమోదీని ప్రజలంతా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్‌గౌడ్, మేకల సారంగపాణి, బండా కార్తీకారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రవిప్రసాద్‌గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, కనట్ల హరి, మద్దెర్ల శ్యాంసుందర్ పాల్గొన్నారు.

దానం నాగేందర్ రాజీనామా చేయాలి

లాలాపేట: బీఆర్‌ఎస్ గులాబీ జెండాపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని బీఆర్‌ఎస్ గ్రేటర్ యువజన విభాగం అధ్యక్షులు ఆలకుంట హరి డిమాండ్ చేశారు. శనివారం లాలాపేటలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి దానం హాజరతున్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్‌ఎస్ శ్రేణులు లాలాపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. బీఆర్‌ఎస్ నుంచి గెలిచి ఇతర పార్టీలకు వెళ్లే నాయకులు తమ పదవులకు రాజీనామా చేసి తిరిగి ఆ పార్టీల టికెట్లపై గెలిచి చూపించాలని లేదంటే పార్టీ మారిన నేతలకు ఎక్కడికి వెళ్లినా నిరసన తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, మల్లికార్జున్, బల్‌రాం, బందెల స్వామి పాల్గొన్నారు.

వైశాఖీ వేడుకల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు



గురుద్వారాలో ప్రార్థనలు చేస్తున్న కిషన్‌రెడ్డి

అమీర్‌పేట: అమీర్‌పేట గురుద్వారాలో జరిగిన వైశాఖీ వేడుకలకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్,సికింద్రాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావ్‌గౌడ్,ఎమ్మెల్యే, సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ హాజరై ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిక్కులు వైశాఖీ వేడుకలను ఎంతో గొప్పగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ దర్శన్‌సింగ్, సర్దార్ సురేందర్‌సింగ్ పాల్గొన్నారు.

‘కిషన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదు’

లాలాపేట: ఐదేళ్ల కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ఏ రోజు అడ్డగుట్ట, మాణికేశ్వర్‌నగర్ వంటి బస్తీలను పట్టించుకోలేదని దానం నాగేందర్ విమర్శించారు. శనివారం ఆదం సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన బూత్‌స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో కిషన్‌రెడ్డి, పద్మారావు చేసిన అభివృద్ధి సికింద్రాబాద్‌లో ఎక్కడా కనబడటం లేదని గతంలో డా. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న హయాంలో తాను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండి ఇచ్చిన హామీ మేరకు మాణికేశ్వర్‌నగర్‌లో 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించానని అయినా నేటికి అది కార్యరూపం దాల్చలేదంటే తరువాత వచ్చిన పాలకుల పనితీరు ఏవిధంగా ఉందో తెలుస్తుందన్నారు. అనీల్‌కుమార్ యాదవ్, మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, విజయారెడ్డి, కోట నీలిమా, ఆదం ఉమాదేవి, అమర్‌నాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి

పద్మారావునగర్: ప్రభుత్వం పాఠశాలలో విద్య వ్యవస్థ బలోపేతంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల విద్యా వికాసానికి ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ భోలక్‌పూర్ క్రిష్ణానగర్ కాలనీలోని మేకలమండి ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ కన్వీనర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్‌రెడ్డి, చైర్ పర్సన్ సంధ్య మాట్లాడారు. మహిళా శక్తిని ఉపయోగించి పాఠశాలల సమగ్రాభివృద్ధికి పాటు పడటం ఈ కమిటీల ప్రధాన ఉద్దేశం అన్నారు. పాఠశాలల్లో కనీస సదుపాయాల కల్పన, మరమ్మతులు, పాఠశాలలో పరిశుభ్రత నిర్వహణ వంటి కార్యక్రమాలను కమిటీలు పర్యవేక్షిస్తాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కన్వీనర్, చైర్ పర్సన్‌లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 21 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, వరలక్ష్మీ, అరుణ, సువర్ణ, రజనీ, నాగమణి, ఫర్జానా, సాధిక పాల్గొన్నారు.

పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్‌తో ట్రాఫిక్ ఉల్లంఘనులను అప్రమత్తం చేయాలి

సనత్‌నగర్: పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ఉల్లంఘనులను అప్రమత్తం చేయాలని ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రంగారావు సూచించారు. నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజుతో కలిసి శనివారం ఆయన రద్దీ ఉండే పలు కీలక చౌరస్తాలను పరిశీలించారు. సంగీత్ చౌరస్తా, సెయింట్ జాన్స్ రోటరీ, క్లాక్ టవర్, రైల్వే స్టేషన్, వైఎంసీఏ ప్రాంతాల్లో పర్యటించి ట్రాఫిక్ సమస్యలను తెలుసుకున్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ పోలీసులు వ్యవహరించాల్సిన తీరుపై రంగారావు పలు సూచనలు చేశారు. నో ఎంట్రీ సమయంలో లారీలు, డీసీఎంలు వంటి భారీ వాహనాలు వస్తే తనిఖీ చేసి పైఅధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. మొబైల్ వాహనం ద్వారా పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం ద్వారా హెచ్చరిస్తూ తిరగాలన్నారు.


రేషన్ బియ్యం పట్టివేత

సనత్‌నగర్: అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సనత్‌నగర్ పోలీసుల సహకారంతో సైబరాబాద్ ఎస్‌ఓటీ బాలానగర్ టీమ్ పట్టుకుంది. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మోతీనగర్ అవంతినగర్‌లో ఓ ఇంట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచారని పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్‌ఓటీ టీమ్, సనత్‌నగర్ పోలీసులు దాడులు చేసి 4 క్వింటళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఓంప్రకాష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ షాబాజ్‌గూడలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ శనివారం పర్యటించారు. షాబాజ్‌గూడ ప్రాంతంలో కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని మరోవైపు తాగునీటి సరఫరాలో ప్రెషర్ తగ్గిందని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందడంతో ఆమె జలమండలి సిబ్బందిని తీసుకుని ఆయా ప్రాంతాల్లో పర్యటించారు.ఆమె మాట్లాడుతూ.. కలుషిత జలాల సమస్యను తక్షణమే నిలిపివేస్తామని లోప్రెషర్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అన్నదానం



గాంధీఆస్పత్రి : సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి ప్రాంగణంలో ఫరెవర్ ఫిట్‌నెస్ సంస్థ నేతృత్వంలో శనివారం నిరుపేద రోగి సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సినీనటుడు సంజయ్‌కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వివిధ ప్రాంతాలతో గాంధీ ఆస్పత్రికి వస్తుంటారని, అలాంటి అన్నార్థుల కోసం అన్నదాన కార్యక్రమం చేపట్టిన ఫరెవర్ ఫిట్‌నెస్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. పరమేష్, చిరంజీవి, మహేష్, సాయి మనోహర్, రఘు, సాయి గౌత్ మనుసూరి కీర్తి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెబుతాం

కంటోన్మెంట్: కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల పార్టీలను కంటోన్మెంట్ నుంచి తరిమికొడతామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇటుక శ్రీకిషన్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కంటోన్మెంట్‌లో అధిక సంఖ్యాకులైన మాదిగలకే టికెట్ కేటాయించాలని కొన్ని రోజులుగా తాము ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్‌లను డిమాండ్ చేస్తూ వచ్చామన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను తమ మాటను పట్టించుకోలేదన్నారు. వర్గీకరణకు అనుకూలంగా ఉన్నామని మాట ఇచ్చిన నరేంద్రమోదీకి తాము గతంలోనే మద్దతు ఇచ్చామన్నారు. దీంతో పాటు ప్రస్తుత ఉప ఎన్నికల్లోనూ బీజేపీ మాదిగ అభ్యర్థికి టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు.17 పార్లమెంట్ స్థానాల్లో మూడు ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాల్లో ఒక్క చోట కూడా కాంగ్రెస్‌కు టికెట్ ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు అజిత్ కళ్యాన్, రొట్టెల సునీల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

నివేదిత ఇంటి ముందు ధర్నా

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌లో నిర్మించిన ‘డబుల్’ ఇళ్లు ఇప్పిస్తామంటూ దివంగత ఎమ్మెల్యే సాయన్న, ఆయన కుటుంబ సభ్యులు తమ వద్ద డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపిస్తూ శనివారం పలువురు నివేదిత ఇంటి ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తమ నుంచి వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఈ విషయమై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి వారం రోజులు గడుస్తున్నా ఎలాంటి స్పందన లేకపోవడంతోనే తాము ధర్నాకు ఉపక్రమించామన్నారు. రాబోయే రోజుల్లో నివేదిత ఎన్నికల ప్రచారాన్ని సైతం అడ్డుకుంటామన్నారు.

బీజేపీని గెలిపించండి

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ ఓల్డ్ బోయిగూడలో శనివారం బీజేపీ నాయకులు బూత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సుచిత్రశ్రీకాంత్ 58వ పోలింగ్ బూత్ ఓటర్లను కలిసి రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను ఓటర్లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మనోహర్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ టికెట్ మాదిగలకే ఇవ్వాలి

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీజేపీ టికెట్ మాదిగలకే ఇవ్వాలని ఆ పార్టీ సీనియర్ నేత డాక్టర్ టీఎస్ వంశ తిలక్ డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు జైనపల్లి శ్రీకాంత్, తీగుళ్ల శివతో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. బీజేపీ టికెట్ కోసం తాను దరఖాస్తు చేసుకున్నానని పార్టీ అధిష్ఠానం తన అభ్యర్థనను మన్నించి, టికెట్ కేటాయిస్తే విజయం సాధించడంతో పాటు కంటోన్మెంట్ అభ్యున్నతికి పాటు పడతానన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా: నివేదిత



మాట్లాడుతున్న నివేదిత

రసూల్‌పురా: స్వార్థంతో పార్టీలు మారే నాయకులను కాకుండా ప్రజా సేవకు అంకితమైన వారిని ఎన్నుకోవాలని బీఆర్‌ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బొల్లారంలో శనివారం 8వ వార్డు బోర్డు మాజీ సభ్యుడు జే.లోక్‌నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయనతో పాటు బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌నే కుటుంబంగా భావించిన గొప్ప ప్రజా నాయకులు సాయన్న అని అలాంటి కుటుంబానికి మాజీ సీఎం కేసీఆర్ అవకాశం కల్పించి నివేదితను అభ్యర్థిగా ప్రకటించారని ఆమెను భారీ మెజారిటీ గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. నివేదిత మాట్లాడుతూ.. గత ఐదు పర్యాయాలు తన తండ్రి సాయన్నను ఆదరించారని గత ఎన్నికల్లో తన సోదరి లాస్యనందితను గెలిపించారని కాని దురదృష్టశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని చెప్పారు. ఈసారి తనను గెలిపిస్తే తన తండ్రి బాటలోనే నడుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, వార్డు అధ్యక్షుడు రవికుమార్, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల నిర్వహణ అభినందనీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

అడ్డగుట్ట: వయస్సును సైతం లెక్క చేయకుండా ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొంటూ సీనియర్ సిటిజన్స్ సత్తా చాటుతున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హెల్తీ సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని ఆర్‌ఆర్‌సీ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన 5వ అథ్లెటిక్ ఓపెన్ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ ఎంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలతో వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ సిటిజన్స్ మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. గత ఐదేళ్లుగా నిర్వహిస్తున్న పోటీలను స్పందని వస్తోందని ప్రతి ఏడాది పోటీల్లో పాల్గొనే వారి సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. ఈ పోటీల నిర్వహణకు ఇప్పటి వరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వచ్చానని, ఇక ముందు కూడా ఉంటాయని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ పోటీలలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, తమిళనాడు తదితర రాష్ట్రాలకు చెందిన 300 మంది సీనియర్ సిటిజన్స్ హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.పి. భగవాన్, జనరల్ సెక్రటరీ ఎంఆర్‌పీ బాబు, ఉపాధ్యక్షులు అహ్మద్ అలీ, వేణుగోపాల్, విలియం, కుమార్ పాల్గొన్నారు.

మెదడు శస్త్ర చికిత్సల్లో ఏఆర్, ఏఐల విప్లవం



రాంగోపాల్‌పేట్: అగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రెండింటిని కలిపి రూపొందించిన కొత్త పరికరం మెదడు, ఇతర శస్త్ర చికిత్సల్లో సరికొత్త విప్లవానికి నాంది పలికాయని కిమ్స్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ మానస్ పాణిగ్రాహి అన్నారు. ఈ పరికరంతో ఇప్పటికే 16 మందికి విజయవంతంగా శస్త్ర చికిత్సలు పూర్తి చేశామని వివరించారు. శనివారం సికింద్రాబాద్ కిమ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్కియా అనే కంపెనీ నుంచి వచ్చిన ఈ సరికొత్త పరికరం మెదడు శస్త్ర చికిత్సల్లో చాలా ఉపయోగపడుతుందన్నారు. గతంలో రోగి ఏదైనా సమస్యతో వచ్చినపుడు ముందుగా సీటీ స్కాన్, ఎంఆర్‌ఐల ద్వారా లోపల కణితులు ఎక్కడ ఉన్నాయో గుర్తించి మార్కింగ్ చేసుకుని న్యూరో నావిగేషన్ పరికరంతో శస్త్ర చికిత్స చేసే వాళ్లమని చెప్పారు. దీనికి మత్తు మందు కొంత ఎక్కువ ఇవ్వాల్సిన అవసరం ఉండటం, న్యూరో నావిగేషన్ పరికరం ఖరీదు ఎక్కువగా ఉండటం వల్ల రోగి ఖర్చు కూడా పెరిగేదన్నారు. ఇప్పుడు అగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గల ఈ పరికరం ద్వారా చాలా సౌలభ్యం ఉంటుందన్నారు. దీని నుంచి రోగికి ఎలాంటి హాని కలిగించని లేజర్ కిరణాలను పంపి సీటీ స్కాన్‌ను దీనికి పంపి తర్వాత రోగికి ఈ పరికరం ద్వారా మెదడు లోపలి భాగాలను త్రీడీ రూపంలో స్పష్టంగా చూడవచ్చన్నారు. మొట్టమొదటి సారిగా కిమ్స్ ఆస్పత్రిలో 16 మంది రోగులకు ఈ పరికరంతో శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Wanted

- అన్నపూర్ణ హోమ్‌కేర్ HYDలో కేర్ టేకర్స్, పేషెంట్ కేర్, బేబీ కేర్, పెద్దవారికి సేవ చేయడానికి ఆయాలు, నర్సులు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 16000/- to 30000/-, రూమ్ + మీల్స్ ఫ్రీ. ఫోన్: 9390427694 [H-788079]
- ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి Hydలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ట్రైనింగ్ టీమ్‌లీడర్స్, పార్ట్ టైం ఫుల్ టైం (జీతం + కమీషన్) కావలెను. Ph: 8121020116, 7396999079 [HA-1898]
- ఫార్మా ఆఫీసులో డ్రైవర్స్, ఆఫీస్ బాయ్స్, వాచ్‌మెన్ కావలెను. (సర్వెంట్ క్వార్టర్ ఇవ్వబడును) @195 వాయుపురి, ECIL దగ్గర. Ph: 8886813318 [HA-1897]
- మెస్‌లో పనిచేయుటకు సప్లయర్లు, క్లీనర్స్ కావలెను. మంచి జీతం + వసతి కలదు. సంప్ర।। 8367679977 / 9848454499 [H-799936]
- అనుభవం గల హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం + వసతి + భోజనం కల్పించబడును. సంప్ర।। 9848386802 / 8185047477 [H-778704]
- ప్రముఖ క్లాత్ షోరూంలో పని చేయుటకు సేల్స్ అసోసియేట్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly: 10th to డిగ్రీ, జీతం: 11-16 వేలు. లొకేషన్: కొండాపూర్, అమీర్‌పేట, నిజాంపేట, గచ్చిబౌలి. ఫోన్: 9052709821 [H-799933]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-799868]
- ప్రముఖ సంస్థలో పని చేయుటకు Experienced మార్కెటింగ్ టీమ్ లీడర్స్, మేనేజర్స్ కావలెను. ఆకర్షణీయమైన కమీషన్, ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర।। ✆ 7392924969. [B-1239043]
- L.B.నగర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్స్ (M/F) & లేడీ టెలికాలర్ కావలెను. మంచి జీతం. Ph: 7993421866, 6303103589 [HA-14267]
- మహిళలు కావలెను. మీరు ఉంటున్న ప్రాంతంలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్ & స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పుటకు టీచర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వర్క్ టైమింగ్స్: 4 గంటలు. ఫోన్: 8143281646 [H-801611]
- మెహిదీపట్నం-అత్తాపూర్ రోడ్డులో జ్యోతినగర్ నందు కారు డ్రైవర్ & ఇంట్లో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. విడివిడిగా లేదా భార్యాభర్తలు అయినా అభ్యంతరం లేదు. ఫోన్: 9885890222/ 8777414309 [HA-804919]
- పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర।। 9391912949, 040-40123376. [H-799727]
- హెల్పర్లు, వాచ్‌మెన్ / డాగ్ కేర్ టేకర్ కావలెను. ఫోన్: 9000779933 మూసారాంబాగ్ [HA-2921]
- మహిళలకు మాత్రమే : బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన స్త్రీ తనని తాను నిరూపించుకునేందుకు అద్భుత అవకాశం. Age 30+, Degree, F.P. Note - మీపై మీకు నమ్మకం లేని వాళ్ళు దయచేసి Call చేయవద్దు. ఫోన్: 80081 16674, అరవింద దేవి, AGM [V-6438]
- నెలకు 50,000 – 1,00,000 వరకు (శాలరీ + కమీషన్) ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి, మార్కెటింగ్, సేల్స్ ఏజెంట్స్, టెలీకాలర్స్, రిటైర్డ్, చిట్స్ మొ।। M/F కావలెను. ✆ 82470 06127 [B-1242213]
- ట్రేడింగ్ సెక్టార్లో ఉద్యోగ అవకాశాలు ఏదైనా డిగ్రీ కలిగిన యువతీ యువకులు కావలెను. జీతం: 20,000/- ✆ 9010620618, 9052744464 [G-781]
- ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు, వంట పనికి మరియు హోమ్ లో కేర్ టేకర్స్ స్త్రీ / పురుషులు కావలెను, మంచి జీతం, ఉచిత వసతి + భోజన సౌకర్యం కలదు. ఫోన్: 7207804159, 6304637693 [H-788074]
- ఆఫీసులో పనిచేయుటకు మేనేజర్ (F) కావలెను. 3 సం।।ల అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉండవలెను. కూకట్‌పల్లి వారికి ప్రాధాన్యత. Ph: 8688872401 [H-799866]
- ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (F) కావలెను. 3 సం।।ల అనుభవం కలిగి, Excel, M.S.Word వచ్చి ఉండవలెను, కూకట్‌పల్లి వారికి ప్రాధాన్యత. Ph: 8688872401 [H-799867]
- ఉప్పల్ డిపో వద్ద మా ఫార్మా కంపెనీకి కంప్యూటర్ ఆపరేటర్, టూరింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్ బాయ్స్, ప్యాకింగ్ గర్ల్స్ కావలెను. Ph: 7989823219 [H-800469]
- RTC X రోడ్స్ అశోక్‌నగర్, బాయ్స్ హాస్టల్ వంటశాలలో వంట మనుషులుగా స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి+భోజనం. 9292101119 [H-14257]
- చర్లపల్లి ఏరియాలో డిగ్రీ చదివిన, 40సం. లోపు వయసు కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గంటల డ్యూటీకి జీ: 17,000/- ఇవ్వబడును. Contact ✆ 97053 59007. [B-755561]
- గుజరాత్‌లోని మార్వాడి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను జీతం: 13k - 17k, రీజనల్ ఆఫీసు: కూకట్‌పల్లి JNTU. ఫోన్: 9440096691, 9705216479 [H-787839]
- ప్రముఖ ట్రేడింగ్ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు రియల్ ఎస్టేట్, LIC, MLMలు చేసిన & రిటైర్డ్ ఉద్యోగులు కావలెను. జీతం+కమీషన్. 9010620618, 9052344464 [G-788]
- Sales Girl Required In Sainikpuri. Experience In Bangle Store Or In Beads Work Or In Cosmetics Required Call: 9704990633 [H-778751]
- Reputed Construction Company Requires Production Engineers (Pref Mechanical Engineers). Walk-in Interviews on 15th to 18th April 10am to 5pm Ph: 7330784488 [H-804778]
- Walk in interview on 14-04-2024 for lady office incharge for an office at Shop No.327 Padmavati Plaza Near KPHB Bus stand from 10.30 am to 2.30 pm. Ph: 7730029436/ 9440638798 [H-799736]
- For Online Deliveries Wanted Drivers for online deliveries who have license & good exp for driving Tata Ace & Ashok Leyland Ph: 8919831447 [H-787749]
- Wanted PROS AND OFFICE ADMINS FOR REPUTED EDUCATIONAL INSTITUTIONS Qualifications: Degree. For NARSINGI AND SUNCITY 8919737607, 7416224125 [H-787748]
- House Keeping / Service Boys, For a Hotel Resort at Moinabad, hyd. Accomodation Food Provided. 8555829996 & 9010911400 [H-804916]
- Required Agency/Agent For Digital Marketing / Social Media Business Promotions Ads on Google, FB, Instagram, Whatsapp, E-Paper : 9893869473 [HA-854]

FACULTY TEACHERS

- Req: Pre-Primary, Primary @ High School Teachers for All Subjects. Beside TKR College, L.B.Nagar, Qly: Any Degree, Sal: 12K - 16K. Ph: 9618253290 / 7680803231 [H-801610]
- Pavithra Int. School is Hiring Teaching & Admin and Principals For Branches in Hyd. Ph: 9392666437, Watsap 9248038091. Email: careers@pavithra.net [H-804922]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు) ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : జీతపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

సాక్షి — మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి. 9912220378 9912220379